


This month's Koumudi is also very good.  Yet, I have to go through all articles. But glance itself gave us good idea.
Poem by M.V. Ramireddy garu is very good.
Your editorials are incorporating little poetry and stories to explain important things of daily life. It is unique and nurturing idea. I first read your cover image poem and editorial.
Thank you for publishing my poem as you mentioned earlier.

***Narayana Garimella***

Dear friend,
Thank you very much for your issue. the take-0ff of Malladi's article is really excellent and the first experience is well depicted.
congrats.
Have a wonderful day,

yours sincerely
veeren.

*(యండమూరి వీరేంద్రనాథ్)*

మా అభిమాన రచయిత శ్రీ మల్లాది వెంకట కృష్ణమూర్తి గారి 'నా సాహితీ జీవనంలో జరిగిన కథ' వ్యాసంలో మా పుట్టిన వూరు విజయవాడలోని నవరంగ్ టాకీస్, లీలా మహల్, అలంకార్ సినిమా హాల్స్ ఆ పరిసరాలను గురించి చదివిన నా మనస్సు ఆహ్లాదంతో ఒక్కసారి విజయవాడ నగరాన్ని చుట్టి వచ్చింది. వెంకట కృష్ణమూర్తి గారి చిన్నప్పటి పుస్తక పఠనం, మొదటి రచనలు, వ్యక్తి ఎంత ఎత్తు ఎదిగినా వారి తొలిమెట్టు లోని అనుభవాలు అలజడితో కూడిన మధుర జ్ఞాపకాలేనేమో! యింత చక్కటి రచనలు అందిస్తున్న 'కౌముది' కి నా అభినందనలు

*అరుణ శర్మ నిమ్మగడ్డ*
*సిడ్నీ, ఆస్ట్రేలియా*

మదర్స్ డే ని దృష్టిలో ఉంచుకుని చేసిన కవర్ పేజి మరియూ కవితా చాలా చాలా.. బావున్నాయి. ఈ అద్భుత ముఖ చిత్రాన్ని అందించిన మీకు నా అభినందనలు. కవిత చదువుతున్నప్పుడు నిజంగా కళ్ళు చెమర్చాయి.

*సుధ నాగళ్ళ*
*న్యూజెర్సీ*

kindati nela modhalayina "okati ontari anke" navala follow avutunna.chaala bagundi.
inka ee nela start ayina malladi gaari "jarigina kadha" kuda chaduvutunnanu..
agraharam kadhalu kuda chala bagunnayi.
Mee koumudi patrika lo edo teliyani sajeeva kala untundi.
Enduko teliyadu..okkosari enno samasyalatho untu ee site open chesi aa koumudi mukha chitram chusthe edo haayiga anipistundi.
Ee credit antha kanthi kiran gaaride.....naaku mi koumudi mukha chitralanni chala baga manasuki haddukune la anipisthayi.
Daniki Kiran prabha gari kavitha. abbbbba!!!!!!!!!
ee nela koumudi mukha chitram amma , kavitha entha bagunnayante,
ee vesavilo chaddennam lo kottha aavakaaya nanchukunnanta kammga.....undi....

antha andam ga kudirindi koumudi mukhachitram and aa kavitha.

vache sanchika kosam eduruchustuuuuu

***Usha sandhya.V***

namastE ! mukha patra kavita may 2010 nijaMgaa chaalaa touching gaa vumdi. chaalaa thanks.

***Achella Srinivasa Rao***

**మల్లాది** వెంకటకృష్ణమూర్తి గారి కొత్త శీర్షిక 'జరిగిన కథ' చాలా ఇంట్రెస్టింగ్‌గా వుంది. నలభై ఏళ్ళ సాహితీ జీవితంలో ఖచ్చితంగా మేలిముత్యాల లాంటి సంఘటనలెన్నో ఉండి ఉంటాయి. వాటిని మాతో పంచుకోబోతున్న వెంకట కృష్ణమూర్తి గారికి, వాటిని చదివే అవకాశాన్ని మాకు కలిగిస్తున్న మీకూ మా అభివందనాలు.

*జి.ఎస్.జయకుమార్*

*సియాటిల్*

**మల్లాది** గారి సాహిత్యానుభవాలని మా ముందుకి తెస్తున్న 'కౌముది' తన ప్రత్యేకతని నిలబెట్టుకుంటోంది. ఆంధ్రదేశం లోని ఏ పత్రికా చేయని సాహసం, ప్రయోగం ఈ శీర్షిక. దీన్ని సాధించిన 'కౌముది' కి హేట్సాఫ్. 'కౌముది'ని తన శీర్షికకి వేదికగా అంగీకరించిన మల్లాది వెంకట కృష్ణమూర్తిగారిని అభినందిస్తున్నాను.

*కొల్లి రజనీకాంత్*

*వాంకూవర్, కెనడా*

**మల్లాది** గారి 'జరిగిన కథ' చాలా ఆసక్తికరంగా మొదలైంది. ముఖ్యంగా నాలుగు దశాబ్దాల క్రిందటి వారి చందమామ కథ చదవడం ఎంతో నొస్టాల్జిక్‌గా అనిపించింది.

*కొప్పురపు శ్రీవాణి*

*సికింద్రాబాద్*

**తెలుగు** నవలా , కథా సాహిత్యంలో తనదైన ముద్రవేసిన మల్లాది గారి మనసులో మాటలని మాతో పంచుకోడానికి నిర్ణయించుకోవడం ఎంతో ముదావహం. ఈ శీర్షికతో మీ కౌముది కున్న గుర్తింపు రెట్టింపు అవుతోంది. అందుకోండి మా అభినందనలు.!

*కీర్తన, కావ్య*

*డిట్రాయిట్*

మల్లాది వెంకట కృష్ణమూర్తిగారి 'జరిగిన కథ' లోని తరువాతి భాగం కోసం నిరీక్షణ ఆపుకోలేకుండా ఉన్నాము.

*సి.వెంకటేశ్వర రావు*

*భువనేశ్వర్*

ఈ నెల కవితా కౌముదిలో తులసీ మోహన్ గారి కవిత ఎంతో అందంగా అద్భుతంగా ఉంది. 'చలికాలం తాలూకు ఆఖరి జ్ఞాపకాలు', 'పొగమంచు సాంబ్రాణి'..ఎంత చక్కటి పదప్రయోగాలు..! అలానే అందమైన ప్రకృతి దృశ్యంలో నిత్య జీవిత సత్యాలని ప్రతిబింబించే కవితా ప్రక్రియ ఎప్పుడూ బావుంటుంది. దీన్ని అత్యంత సమర్థవంతంగా సాధించారు రచయిత్రి.

*శ్రీనివాస్ చక్రవర్తి*

*ముంబయి*

**ఎమ్వీరామిరెడ్డి** గారి 'రెండు ప్రేమ తీరాలు' కవితలో భావుకతకి ఆటంకం కలిగించకుండా చక్కని నీతిని చెప్పారు. సామాన్యంగా కవిత్వంలో పాఠాలు చెప్పాలనుకున్నప్పుడు ఫీల్ దెబ్బ తింటుంది. కానీ రామిరెడ్డి గారు అటు ప్రయోజనాన్ని, ఇటు ఫీల్‌నీ చక్కగా సమన్వయిస్తూ కవితని నడిపించారు.

*కె.చంద్రశేఖర్*

*విజయవాడ*

**ఎమ్వీరామిరెడ్డి** గారి కవిత ముగింపులో 'కళేబరం నిండా మనిషి చర్మం మొలవడం' అన్న ప్రయోగం బావుంది. అసలైన ప్రేమ ఎక్కడ దొరుకుతుందో చెప్పి మా కళ్ళు చెమ్మగిల్లేలా చేశారు. రచయితకి అభినందనలు.

*మాలతీ సుధాకర్*

*జెర్మనీ*

ఈ నెల కవితా కౌముది గురించి చిన్న కంప్లెయింట్.. ఉగాది వెళ్ళిపోయిన చాలా రోజులకి ఉగాది కవితలు వేశారేమిటి? కవితలు బానే ఉన్నాయి కానీ, సందర్భం గడిచి చాలా రోజులైంది కదా అనిపించింది. బహుశా మంచి కవితలు ఎప్పుడైనా చదువుకోవచ్చు అని మీ భావమేమో.. అలా ఐతే దాన్ని మేమూ సమర్థిస్తాము.!

*ఎల్.విశ్వకవి*

*టంపా, ఫ్లోరిడా*

**నారాయణ** గరిమెళ్ళ గారి కవితలో పోలిక మాకు బాగా నచ్చింది. నోరు లేని జీవాలన్నింటిలో జీవ సౌందర్యాన్ని చూడగలిగి, మనలో లుప్తమౌతున్న ఆ భావం కోసం వేదన చెందడం అన్న భావన బావుంది. మీ కవితల ఎంపిక చాలా బావుంటోంది.

*కె.ఎస్.వి. రామచంద్రరావు*

*సెయింట్ లూయిస్*

బచ్చోటి శ్రీధర్ గారి 'రస రేఖలు' పంచదార గుళికల్లా, కోటబుల్ కోట్స్‌లా ఉంటున్నాయి.

*మోతుకూరి ప్రసాద్*

*నందిగామ*

పుస్తక పరిచయం శీర్షికలో జొన్నవిత్తుల గారి 'తెలుగు వేదం' పరిచయం చదివాను. మీరు ఆ పుస్తకంలోని ఆత్మని సరిగ్గా పట్టుకోగలిగారు. అత్యంత ప్రతిభావంతంగా అందులోని సారాంశాన్ని క్లుప్తీకరించారు. క్రిందటి నెలలో జొన్నవిత్తులగారు సిలికాన్ వేలీకి వచ్చినప్పుడు ఆయన సభకి హాజరై ఆయన పాండిత్యాన్ని చవిచూసిన వాళ్ళలో నేనూ ఒకడ్ని.

*సత్యనారాయణ మూర్తి వెలివోలు*

*సన్నీవేల్*

జొన్నవిత్తుల గారి తెలుగువేదం గురించి చదివాను. పుస్తకం లభ్యమయ్యే వివరాలు ఇవ్వడం చాలా బావుంది. ఇండియాలో ఉన్న మా తమ్ముడికి ఫోన్ చేసి ఈ వివరాలతో పుస్తకం కొని పంపించమని చెప్పాను.

*విజయలక్ష్మి కుదరవల్లి*

*రివర్ సైడ్, కాలిఫోర్నియా*

'కాలమ్ దాటని కబుర్ల'తో ప్రతినెలా మమ్మల్ని అలరిస్తున్న బలభద్రపాత్రుని రమణి గారు వ్రాసిన సినిమా 'అందరి బంధువయా' చూశాము. సంభాషణా రచయిత్రిగా ఆమె నూటికి 150 శాతం మార్కులు సంపాదించుకున్నారు. వారికి నా అభినందనలు అందచేయండి.

*శ్రావణీ సురేష్*

*అమరావతి*

మన రచయిత్రి రమణి గారి సినిమా 'అందరి బంధువయా' చిత్రం చూశాము. మా హృదయాలని కదిలించే సన్నివేశాలెన్నో కలిపి హృద్యమైన కథని అల్లడమే కాక, సందర్భానికి తగిన సంభాషణలు వ్రాసి తమ అనుభవాన్ని నిరూపించుకున్నారు.

*తనికెళ్ళ సుందరమూర్తి*

*ఖైరతాబాద్, హైదరాబాద్*

మీరు ముందునుంచీ మాకు తెలియచేస్తున్న బలభద్రపాత్రుని రమణి గారి సినిమా 'అందరి బంధువయా' మాకు బంధువైపోయింది. మేము చూశాక కనిపించిన వారందరికీ చెప్పాము, తప్పని సరిగా చూడమని. కాలమ్ దాటని కబుర్లలో చిలికించే హాస్యాన్ని మరింత పరిణితితో సినిమా నిండా నింపి మమ్మల్ని కడుపారా నవ్వించారు. పత్రికా ముఖంగా రమణి గారిని అభినందిస్తున్నాను.

*యలమంచి వేణుమాధవ్*

*నెల్లూరు*

ఈ నెల కాలమ్ దాటని కబుర్లు చదువుతుంటే మళ్ళీ ఒకసారి వేసవి శెలవులకి మా వూరు వెళ్ళినట్లుంది. నొస్టాల్జిక్ ఫీలింగ్స్ కలిగించేలా వ్రాయడం రమణిగారి ప్రత్యేకత..!

*కందేపి దివాకర్*

*న్యూజెర్సీ*

'**తెలుగు** పలుకుబడి' కొత్త శీర్షిక బావుంది. మాకు తెలీని చాలా కొత్త మాటలని , ప్రయోగాలనీ తెలుసుకుంటున్నాం. పాఠకుల అభిరుచుల్ని అంచనా వెయ్యడంలో మీరెప్పుడూ పొరబడడం లేదు. గుడ్ జాబ్! కీపిట్ అప్!

*పరుచూరి హర్షప్రియ*

*న్యూయార్క్*

'**తెలుగు** పలుకుబడి' మొదటి భాగమే మమ్మల్ని ఎంతగానో ఆకట్టుకుంది. ఇంకా వచ్చే సంచికలలో కొత్త కొత్త మాటలకోసం, వాటి వివరాల కోసం ఎదురు చూస్తుంటాం.

*కోడూరి జయరామారావు*

*దుర్హమ్, నార్త్ కరొలైనా*

**వేదుల** సుభద్రగారి 'చదవని ఉత్తరం' మా గుండెల్ని పిండేసింది. చదివాక చాలా సేపు ఏదో కోల్పోయిన వెలితి. రచయిత్రి గారికి కృతజ్ఞతలు.

*కొనకళ్ళ సుశీల*

*విశాఖపట్నం*

ప్రతినెలా బావుంటున్నా, ఈ నెల 'అగ్రహారం కథలు' ఎపిసోడ్ మమ్మల్ని కదిలించింది. పోస్టుమాస్టారూ, చదువుమీద వల్లమాలిన అభిమానం ఉన్న నిరుపేద అబ్బాయి.. ఎంతచక్కటి కాన్వాసు మీద జీవితాన్ని చిత్రించారండీ..! టైమ్ మెషీన్ లాంటిది ఉంటే మళ్ళీ ఒక్కసారి ఆ కాలం లోకి వెళ్ళాలని ఉంది.!

*కె.వి. గణేష్*

*గ్లెండేల్, అరిజోనా*

**ఉమ** గారి లేఖాయణంలో 'అమ్మా..కన్న బిడ్డలందరూ నీ జ్ఞాపకాల ఆస్థిని తలా కాస్త పంచేసుకుని, భద్రంగా గుండెలోతుల్లో వాటిని దాచేసుకుని..' అన్న వాక్యం కళ్ళల్లో నీరు నిలిపింది.! ఉన్నవూరు..కన్నతల్లి..ఏమిచ్చి రుణం తీర్చుకోగలం.! థాంక్స్ ఉమ గారు.. మనసులోని సున్నితమైన కోణాల్ని స్పృశిస్తున్నారు.! ధన్యవాదాలు..!!

*సి.హెచ్.రామకృష్ణ*

*రినో, నెవడా*

**తుషార** గారి 'రియల్ మాయ'లో సమకాలీన అంశాల్ని భలేగా చెప్పారు. నిజంగా ఇలాంటి సంఘటనే నా అనుభవంలోకి వచ్చింది. రచయిత్రి గారికి అభినందనలు.

*మణి కె. సత్యానంద్*

*కువైట్*

**‘భారతీయాంగ్లకవులు‘** శీర్షిక ద్వారా చాలా కొత్త విషయాలు తెలుసుకుంటున్నాం. అనువాద కవితలని చదవడం కూడా ఒక వినూత్నమైన అనుభవం. డా.శ్యామల గారికి మా రిగార్డ్స్ తెలియచేయండి.

*ఎర్రాప్రగడ కృష్ణ శాస్త్రి*
*వరంగల్*

**డొక్కా** శ్రీనివాస్ గారి ‘టేకిట్ ఈజీ‘ రచనా విధానం లో ప్రతివాక్యం నవ్విస్తోంది. మామూలు వాక్యం కూడా ఆయన వ్రాసే శైలిలోకి వెళ్ళేసరికి నవ్వుల మతాబాలా మారిపోతోంది. "పిల్లలూ..! ఎక్కాలు చెప్పేప్పుడు రాజమండ్రీ బ్రిడ్జి మీద గోదారెక్స్‌ప్రెస్ లా దూకుడుగా దడదడ చెప్పేయ్ కూడదు, మనకొచ్చినా సరే. అలా చేస్తే ఆరో ఎక్కం తర్వాత దెబ్బయిపోతాం.." ఈ చివరి కొసమెరుపు చచ్చేంత నవ్వు తెప్పించింది. శ్రీనివాస్ గారి కలం నుంచీ ఈ నవ్వులు జల్లులు ఇలానే కురవాలని కోరుకుంటూ..

*మల్లాది లక్ష్మీకళ*
*హెచ్.ఎ.ఎల్, బెంగుళూరు*

**‘శ్రీనివాస** ఫణి కుమార్ గారు ‘టేకిట్ ఈజీ‘ అంటున్నా మేము సీరియస్ గానే తీసుకుని వారు వ్రాసిన ఇన్సిడెంట్స్ అన్నింటికీ అతి సీరియస్‌గా నవ్వేసుకుని మళ్ళీ నెల ఎప్పుడొస్తుందా అని వెయ్యి మౌస్ క్లిక్కులతో ఎదురుచూస్తున్నాం..!

*దేవులపల్లి వీణాధరి*
*హ్యూస్టన్, టెక్సస్*

**ఆహాః**..ఎంత భాగ్యం..మాయాబజార్ పాటల విశ్లేషణ చదువుతూ ఆ దృశ్యాలని చూడగలగడం..! మంచి మిత్రుడితో కలిసి మళ్ళీ ఆ సినిమా చూస్తున్న అనుభూతిని కలిగించారు.

*కలపాల సంజీవి*
*పూనా*

**‘రాజా‘** గారి శీర్షికకి అనుబంధంగా వీడియో పాటల లింకుల్ని ఇవ్వడం మళ్ళీ మొదలు పెట్టినందుకు ధన్యవాదాలు. ఈ శీర్షిక ద్వారా ఎన్నో కొత్త విషయాలు నేర్చుకోవడమే కాక వెంటనే సినిమాలోని ఆ పాటల్ని చూసి రాజా గారి వ్రాసిన వ్యాఖ్యానాలని అన్వయించుకోగలుగుతున్నాం.!

*లంక తిమ్మారెడ్డి*
*కరీంనగర్*

**తెలుగు** చలన చిత్రదర్శకుల్లో మంచి దర్శకులు ‘శరత్‘ గారు. చాలాకాలంగా అనుకుంటున్నాం, ‘ఆయన ఏమైపోయారా?‘ అని. ‘కౌముది‘ ద్వారా ఆయన గురించిన విశేషాలు తెలుసుకోవడం చాలా ఆనందదాయకంగా అనిపించింది.

*ఎస్.వి.శివారెడ్డి*
*మెదక్*

ఈ నెల 'మొదటి సినిమా' శీర్షికలో అలనాటి హిట్ దర్శకుడు 'శరత్' గారిని పరిచయం చేయడం బావుంది. ఎన్నో కొత్త విషయాలు తెలుసుకున్నాం.

*రెంటాల జగపతి*

*తెనాలి*

మే 2010 'కౌముది' సంచికలో 'మీకు నచ్చిన ఒక్క శీర్షిక' గురించి చెప్పండి అంటే వెంటనే 'బాబాయ్' కథ అని చెప్పడానికేమాత్రం సందేహించను. జస్ట్ హేట్సాఫ్ టు మారుతీ రావు గారు. 40 సంవత్సరాల క్రిందటే ఇలాంటి కథ వ్రాయడం అయనలోని రచనా శక్తికి గల పరిణితిని సూచిస్తుంది.

*స్వామి ఎస్.వి.ఎస్*

*జైపూర్, రాజస్థాన్*

ఈ నెల 'అనగనగా ఒక కథ' లో గొల్లపూడి మారుతి రావు గారి 'బాబాయి' కథ మా హృదయాలని కదిలించింది. మంచితనం ఎంత అంటువ్యాధో సున్నితంగా చిత్రించారు. నిజంగా 'అందరూ బాబాయి'లే ఐతే సమస్యలే ఉండవు కదా. మారుతీ రావు గారూ..మరో సారి మానవత్వానికి కొత్త అర్థాన్ని తెలియచేసిన మీకు మా హృదయపూర్వక ప్రణామాలు.!

*ఇ.వి.కళ్యాణి*

*సెయింట్ పాల్, మినిసోట*

ఈ నెల కథల్లో శైలజా సోమయాజుల గారు వ్రాసిన 'ఫ్లిప్ ఫ్లాప్ ప్రయాణం' కొత్త రకంగా సాగింది. ప్రాణం లేని వస్తువులకి స్వగతాలు ఉంటే ఎలా ఉంటుందో మనసులకి హత్తుకునేలా చెప్పారు. రచనా శైలి కూడ అతి సున్నితంగా, సరళంగా సాగింది. రచయిత్రికి అభినందనలు

*సూరపనేని రాంబాబు*

*వాంకూవర్, కెనడా*

దశిక శ్యామలా దేవి గారి 'గుర్తింపు' కథ సరదాగా వుంది. జీవితంలోని లైటర్ విషయాలని కూడా అందంగా ఎలా చూడొచ్చో బాగా చెప్పారు.

*శ్రీనాథ మూర్తి*

*కొలరాడో స్ప్రింగ్స్*

"తన గురించి తాను సరిగ్గా ఆవిష్కరించుకోలేని ప్రతి మనిషీ ఎంత పెద్దప్రపంచంలో ఉన్నా ఒంటరిగానే మిగిలిపోతాడు.." విప్లవ్ గారు చాలా బాగా చెప్పారు. ఇన్నాళ్ళూ మమ్మల్ని అలరించిన 'కిటికీలో ఆకాశం' ఈ నెలతో ముగిసిందంటే ఎంతో బెంగగా అనిపించింది. ప్రతినెలా రాధికా, చైతన్య..మా కళ్ళముందు కదులుతున్నట్లే ఉండేవారు.

*ఎమ్.ఎస్.రజనీకాంత రావు , ఆస్ట్రేలియా*

ఈ నెలతో ముగిసిన సీరియల్ 'కిటికీలో ఆకాశం' ఖచ్చితంగా తెలుగు నవలల్లో ఒక విభిన్నమైన నవలగా మిగిలిపోతుంది. విప్లవ్ గారి కలం నుంచీ ఇలాంటి నవలలు మరిన్ని వస్తాయని ఆశిస్తున్నాం.

*టి.కృష్ణ కుమార్*

*గుంటూరు*

**'కిటికీలో ఆకాశం'** నవల వచ్చినన్ని రోజులూ మరో 'వడ్డెర చండీదాస్' ని చదువుతున్నాం అనిపించింది. రచయిత విప్లవ్ గారికి మంచి భవిష్యత్ ఉంది.

*మహేంద్ర భూపతి రుద్రరాజు*

*భీమవరం*

**'మళ్ళీ రైలు తప్పిపోయింది'** నవలలోని ప్రతి సన్నివేశాన్ని రచయిత పట్టు ఎక్కడుందా అన్న కోణంలో విశ్లేషిస్తూ చదువుతున్నాం. మారుతీ రావు గారి వాక్య నిర్మాణం, సన్నివేశ చిత్రణా రెండూ ప్రత్యేకంగా ఉన్నాయి. అలాగే ఎటెన్షన్ టు డిటెయిల్స్ కూడ కథాగమనాన్ని ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి. "చేతకాని పనిని , ఆమె కోసం చేసిపెడుతున్నట్టు ప్రదర్శించి , వీలైతే ఓ చిన్న దెబ్బ తగిలించుకుని, ఆమె సాయాన్ని ఓ అరగంట పొందటం అతనికి కొత్తేమీ కాదు. ఆ సందర్భంలో ఆమె రాసుకున్న లవండరు వాసనా, రెండుగా విడిపోయిన జడల విసురూ, చెవికింద పుట్టుమచ్చ సోయగం..అన్నీ దగ్గరగా చూశాడు..' ఎంత సీనిక్ వివరణ ఇచ్చారండీ..! 'చెవికింద పుట్టుమచ్చ సోయగం..'.. ఏ దర్శకుడైన ఈ సీన్‌ని చిత్రించాలనుకుంటే..ఇంతకంటే స్క్రీన్ ప్లే ఏం కావాలీ..!!? హేట్సాఫ్  గొల్లపూడి గారూ..!

*శోభనా ప్రసాద్*

*మలేసియా*

♣